జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 28 | సెప్టెంబర్ | 2024 ◆ పేజీలు : 7

## వైరల్ జ్వరాల నియంత్రణకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



2లో...



## గ్లోబల్ సిటీ హైదరాబాద్‌కు...
# పెట్టుబడులతో తరలిరండి...

- వినూత్న ఆవిష్కరణలు, నిలకడతో కూడిన అభివృద్ధి కి బాటలు వేద్దాం
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో మరిన్ని అవకాశాలు
- మైన్ ఎక్స్‌పో ఇంటర్నేషనల్ సదస్సులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు విక్రమార్క మల్లు పిలుపు

2లో..

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

### అడిషనల్ డీసీపీ (ఎ.ఆర్.) అనోక్ జై కుమార్

కరీంనగర్‌క్రైమ్, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి

శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని వేడుకలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ (ఎ.ఆర్.) అనోక్ జై కుమార్ హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ (అడ్మిన్),శ్రీధర్ రెడ్డి(సంక్షేమం) లతో పాటు మినిస్టరియల్ సూపరిండెంట్లు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



లోపలి పేజీల్లో..



## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం...

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# గ్లోబల్ సిటీ హైదరాబాద్ కు పెట్టుబడులతో తరలిరండి




- వినూత్న ఆవిష్కరణలు, నిలకడతో కూడిన అభివృద్ధికి బాటలు వేద్దాం
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో మరిన్ని అవకాశాలు
- మైన్ ఎక్స్ పో ఇంటర్నేషనల్ సదస్సులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మట్టి విక్రమార్క మల్లు పిలుపు

రామగిరి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పునరుత్పాదక విద్యుత్, వస్తు ఉత్పత్తిలో ఎంతో ముందు చూపుతో పురోగమిస్తున్న తెలంగాణ రాష్ట్రం అమెరికన్ కంపెనీల భాగస్వామ్యాన్ని సహకారాన్ని కోరుతోందని, గ్లోబల్ సిటీ హైదరాబాద్ కు పెట్టుబడులతో తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధనశాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు అమెరికన్ కంపెనీలకు పిలుపునిచ్చారు. అమెరికాలోని లాస్ వెగాస్ లో జరుగుతున్న మైన్ ఎక్స్ పో 2024 అంతర్జాతీయ సదస్సులో ఆయన గురువారం నాడు (సెప్టెంబర్ 26) ప్రపంచ వ్యాప్త వ్యాపార దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, ప్రముఖ అమెరికన్ కంపెనీల ప్రతినిధుల సమావేశాలలో ఆయన మాట్లాడారు. భారతదేశ ఆర్థిక పురోగతిలో అమెరికన్ కంపెనీలు కీలక పాత్ర పోషించాయని, ముఖ్యంగా తెలంగాణలో దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్ బుక్, ఆపిల్ సంస్థలు హైదరాబాద్ ను తమ స్వస్థలంగా భావిస్తూ.. వ్యాపారాలు నిర్వహిస్తున్నాయని తద్వారా హైదరాబాద్ గ్లోబల్ ఐటీ కేంద్రంగా, ఇన్నోవేషన్ హబ్ గా రూపుదిద్దుకున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యాపార అనుకూల విధానాలు, నైపుణ్యంగల మానవవనరులు, చక్కని మౌలిక సదుపాయాలు గల హైదరాబాద్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం కానున్నదని కనుక అమెరికన్ కంపెనీల వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటూ పెట్టుబడులతో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రత్యేకతను వివరిస్తూ ఈ మహానగరం టెక్నాలజీ హబ్ గానేకాకుండా ఫార్మాసిటీ రంగంలో గ్లోబల్ లీడర్ గా ఉంటుందన్నారు. కరోనా విపత్కర సమయంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, అరబిందో ఫార్మా, బైలాజికల్-ఇ, భారత్ బయోటెక్ వంటి కంపెనీల ఆవిష్కరణలతో "వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్" గా, ఈ నగరం ప్రపంచ ఖ్యాతి గడిచిందన్నారు. ఐటీ అభివృద్ధిలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ఆవిష్కరణ జరుగుతోందని, ఇక్కడ ఏ.ఐ. తో నిర్వహించే పరిశ్రమలు, ఏ.ఐ. అభివృద్ధి, స్మార్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ ఎనర్జీ ఆవిష్కరణలకు పెద్ద పీటవేస్తున్నామని, ఈ విభాగాల్లో ఆసక్తి గల, అనుభవం ఉన్న ప్రపంచవ్యాప్త కంపెనీలకు తెలంగాణ స్వాగతం పలుకు తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో పెట్టుబడులకు గల అవకాశాలను కూడా వివరించారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఇంధన మరియు పారిశ్రామిక విధానాలు రూపొందించడం జరిగిందని, కొత్త ఆవిష్కరణలకు, ఆర్థికాభివృద్ధికి ముఖ్యంగా పునరుత్పాదక విద్యుత్ అభివృద్ధికి ఎక్కువ అవకాశాలుంటాయన్నారు. హైదరాబాద్ లో ఇప్పటికే ఉన్న అమెరికన్ కంపెనీలకు ఇక్కడ సానుకూల వాతావరణం, నైపుణ్యం గల మానవ వనరులు, అత్యుత్తమ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీని వృద్ధి చేయడానికి, నిలకడగల అభివృద్ధికి దోహదం చేసే సొల్యూషన్స్ కు ఎక్కువ అవకాశాలున్నాయన్నారు. హైదరాబాద్ లో నైపుణ్యత గల మానవ వనరులకు కొదవలేదని, పర్యావరణహిత పునరుత్పాదక ఎనర్జీ మరియు గ్రీన్ టెక్నాలజీలకు, సంబంధిత పరిశ్రమలకు అవకాశం మెండుగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తో పాటు ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ శ్రీ ఎన్.బలరామ్, స్పెషల్ సెక్రెటరీ శ్రీ కృష్ణ భాస్కర్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు. మైనెక్స్ 2024 లో గురువారం నాడు (సెప్టెంబర్ 26) ఆయన ఆస్ట్రేలియాకు చెందిన డోపల్ మేర్ కంపెనీ స్టాల్ ను సందర్శించారు. ఈ కంపెనీ రూపొందించిన అత్యాధునిక బొగ్గు మరియు ఓవర్ బర్డెన్ రవాణా బెల్టులను, వాటి పనితీరును పరిశీలించారు. సౌత్ ఆఫ్రికా, స్విజర్లాండ్, గ్యాటిమల వంటి దేశాలలో తమ కంపెనీ బెల్టులతో జరుగుతున్న రవాణా ప్రక్రియను స్టాల్ నిర్వాహకులు వివరించారు.



## మిత్రుని కుటుంబానికి ఆసరాగా బాల్య మిత్రులు



తంగళ్ళపల్లి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన కొండ లక్ష్మీ రాజం ఇటీవల ఆర్థిక ఇబ్బందుల వల్ల సిరిసిల్లలోని ఒక హోటల్లో ఉరివేసుకొని మరణించాడు. లక్ష్మీరాజం కు భార్య పిల్లలు ఉన్నారు. వారి పరిస్థితిని చూసి లక్ష్మీరాజంతో కలిసి చదువుకున్న 1999-2000 సంవత్సరానికి చెందిన పదో తరగతి మిత్రులు శుక్రవారం వారి కుటుంబానికి 1లక్ష 50 వేల రూపాయలను బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి దానికి సంబంధించిన బాండ్ ను వారి కుటుంబానికి అందజేశారు. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మండల విద్యాధికారిని సన్మానించిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మీర్యాల్ కార్ బాలాజీ



కోనరావుపేట, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మాలోత్ మురళి నాయక్ ను బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ గురువారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ధర్మారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని బదిలీని నిలిపివేయాలని ఎంఈఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నం తిరుపతి, మైలారం తిరుపతి, గంగుల బాలకిషన్, అనివేణి అభిషేక్ పాల్గొన్నారు.

## గీత కార్మికునికి జైపూర్ కాలును అమర్చారు




వీణవంక, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి

వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన కోల రాజయ్య అనే గీతకార్మికుడు ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయాడు ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో భగవాన్ మహావీర్ ట్రస్ట్ సౌజన్యంతో అతనికి జైపూర్ ఫుట్ ను అందించడం జరిగింది. ఆలయ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం విద్యా వైద్యం మరియు ఉపాధి ఉమ్మడి కరీంనగర్ వరంగల్ ఆదిలాబాద్ జిల్లాలో మా సేవాకార్యక్రమాలు గత సంవత్సరం నుండి చేస్తున్నాము నరహరి ఐఏఎస్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉండి కూడా జన్మ భూమి పై సేవ చేయడం చాలా అభిమానందనీయం ప్రజలు కోరుతున్నారు.

## వైరల్ జ్వరాల నియంత్రణకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి

వైరల్ జ్వరాలను నియంత్రించేందుకు ఆసుపత్రికి వచ్చే రోగులను పరిశీలించిన తర్వాత అవసరమైన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి పని తీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధి సమావేశాన్ని నిర్వహించుకోవాలని, ఆసుపత్రి దుకాణాలకు సంబంధించి అద్దె పెంపు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు . ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రి పనితీరుపై రివ్యూ నిర్వహించిన కలెక్టర్ ప్రతి అంశానికి సంబంధించిన రిపోర్టు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రికి దాదాపు 400 మంది అవుట్ పేషెంట్లు రెగ్యులర్ గా వస్తున్నారని, వీరికి మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్డులో స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు.శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో పద్మశాలి సామాజిక పవనాలు నిర్మించడానికి నిధులుకేటాయిస్తాననిహామీ ఇచ్చారు. సుల్తానాబాద్ పట్టణంతో పాటు పద్మశాలీల జనాభా ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండి, భవనాల కోసం భూములు కలిగి ఉన్న సంఘాలకు సామాజిక భవనాలు నిర్మించడానికి నిధులుకేటాయిస్తాననిహామీ ఇచ్చారు. శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం నిబద్ధతతో పనిచేసే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. అతడిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాడు తెలంగాణ కోసం మంత్రి పదవిని రాజీనామా చేసి త్యాగం చేసిన మొట్టమొదటి నాయకుడు లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. మొదటగా రాజీనామాలు చేశామని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అబద్ధాలు ప్రచారం చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. పద్మశాలీల కోసం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. చేనేత సహకార సంఘాల్లో సభ్యులైన వారికే కాకుండా ఈ వృత్తిలో ఇతరత్రా పనులు చేస్తున్న అందరికీ పెన్షన్లు ఇవ్వాలని పలువురు ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, జిల్లా ముఖ్య సలహాదారుడు చీకట్ల మొండయ్య,జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు మేరుగు యాదగిరి, మండల సంఘం అధ్యక్షుడు గుండా మురళి, సీనియర్ జర్నలిస్టు సామల హరికృష్ణ, పోపా జిల్లా ప్రధాన కార్యదర్శి సామల రాజేంద్రప్రసాద్, తుమ్మ రాములు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్‌రావు,అంతటి అన్నయ్య గౌడ్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు అంబ దాసు, కామని వెంకట రమణ, ఎలిగేటి రమేష్, గాదాసు రవి, పెగడ పరశురాములు, కొండ సత్తయ్య, దూడం ఆంజనేయులు, దూడం లింగమూర్తి, సామల రాకేష్ పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

**కొడిమ్యాల, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

స్వాతంత్ర సమరయోధుడు,తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వేణు మాట్లాడుతూ స్వాతంత్ర సమరం,తెలంగాణ ఉద్యమంలో బాపూజీ పాత్ర మరువలేనిది అన్నారు.బడుగు బలహీన వర్గాలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.తిరుపతి,జయపాల్ రెడ్డి,ప్రమోద్ కుమార్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమాల్లో కొండ లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది

### ఇల్లందకుంటలో జయంతి ఉత్సవాలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ ఉద్యమరుడు స్వర్గీయ కొండ లక్ష్మన్ బాపూజీ జయంతి సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో వంగ రామకృష్ణ ఆద్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగ రామకృష్ణ మాట్లాడుతూ కొండ లక్ష్మన్ బాపూజీ స్వాతంత్రోద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో బ్రిటిష్ కు వ్యతిరేకంగా బ్రిటిష్ రెసిడెన్సీ పై జాతీయ జెండా ఎగుర వేసి సంచలనం సృష్టించారని అన్నారు.. నిరంకుశ నిజాం వ్యతిరేకంగా నిజాంపై బాంబు దాడి కుట్ర చేశారని, తొలి,మలితరం తెలంగాణ ఉద్యమలలో చురుకుగా పాల్గొన్నా నిఖార్సయిన తెలంగాణ వాది అని అన్నారు...తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయనాయకుడు జలదృశ్యం తన ఇంటిని కేసీఆర్ కి ఇచ్చి ఉద్యమాన్ని నడిపించారు..96 యేళ్ళ వయస్సులో ఎముకలు కోరికే చలిలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేసి ఉద్యమకారులకు స్ఫూర్తి నింపారు..రాష్ట్ర చేనేత రంగాన్ని అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.. ఈ కార్యక్రమంలో డి సి సి జనరల్ సెక్రటరీ గుడెపూ సారంగపాణి,బిసి మండల అధ్యక్షుడు ఆరెల్లి రమేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కనుమల్ల రామకృష్ణ ,బినవేని మహిపాల్ యాదవ్,దంసాని తిరుపతి,మహేష్,రమేష్, ఐలయ్య, సారంగం, వీరరెడ్డి జెలెందర్ రెడ్డి,ఎల్లయ్య,రఫీ,మదన్‌రావు,యూత్ కాంగ్రెస్ నాయకులు మారపల్లి వంశీ, భోగం శ్యామ్,రాజు పాల్గొన్నారు..




# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

### ఐపీఎస్ పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి**

క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు, క్రీడల్లో ప్రతిభ చూపడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చని ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సుల్తానాబాద్ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి ఖో ఖో,అథ్లెటిక్స్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. సుల్తానాబాద్ ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖో ఖో పోటీలలో అండర్- 14 బాలికలు మొదటి బహుమతి, అండర్- 14 బాలురు మొదటి బహుమతి, అండర్-17 బాలురు మొదటి బహుమతి, అండర్-17 బాలికలు మొదటి బహుమతి సాధించారు. అలాగే అథ్లెటిక్స్ లాంగ్ జంప్ అండర్-14 బాలికల విభాగంలో మూడవ బహుమతి, అండర్ -17 బాలికల 100,200 మీటర్ల విభాగంలో రెండవ బహుమతి,అండర్ -17 బాలురు లాంగ్ జంప్,400 మీటర్ల విభాగంలో మొదటి బహుమతి, 100 మీటర్ల విభాగంలో రెండవ బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని, క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, పాఠశాల నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం




**కొడిమ్యాల, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలం కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఎంపీడీఓ స్వరూప, మండల వైద్యాధికారి పరమేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిఓ వాసవి, సిహెచ్ఓ రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి**

జమ్మికుంట పట్టణంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ, ఆందోళన చివరి శ్వాస వరకు స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా తపించిన తెలంగాణ ఉద్యమ దిక్సూచి మాజీ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా సామాజిక తెలంగాణ కోసం అందరం కృషి చేయాలని కోరారు. మూడు తరాల ఉద్యమ నేత పోరాటాలనే ఉగ్గుపాలుగా జీవించిన వ్యక్తి బాపూజీ అని గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో సలీం, సంపత్, రంజిత్, కుమార్ ,లింగయ్య ,రాజు మురళి మహేందర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు, మార్కెట్ విధానాలపై రైతులకు అవగాహన సదస్సు



**జమ్మికుంట, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి**

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యానవన అధికారి ఆర్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. జమ్మికుంట క్లస్టర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ రైతులకు భావితరాల పంటగా పేర్కొన్నారు. సాంప్రదాయ నూనె గింజల కంటే 4 నుంచి 5 రేట్ల అధిక దిగుబడి ఉంటుందన్నారు. పంట సాగుకు అనుకూలమైన పరిస్థితులు, దిగుబడి వచ్చు విధానం, అమ్ముకునే విధానం, మార్కెటింగ్ సౌకర్యం, మొక్కకు ఇవ్వవలసిన పోషకాలు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు, గెలలు కోసే విధానం అంతర పంటలతో వచ్చే ఆదాయం గురించి క్లుప్తంగా వివరించారు. ప్రభుత్వం నుండి కల్పించిన సబ్సిడీ ని ఉపయోగించుకుని రైతులు ఈ పంటను నాటుకోవల్సిందిగా కోరారు...ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి బి. మంజువాణి, వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, ఏఈవో లు రాజేష్, రాంప్రసాద్, అచ్యుత్, లోహియా ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు...

# ఎస్సై ఆంజనేయులుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

## విచారణ చేపట్టిన వేములవాడ ఏ.ఎస్పి శేషాద్రిని రెడ్డి

**కోనరావు పేట, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన మల్యాల ప్రసాద్ సీనియర్ జర్నలిస్టును ఇదివరకు కొనరావుపేట మండల ఎస్సైగా పనిచేసిన డి.ఆంజనేయులు కులం పేరుతో దూషించినాడని పోలీసు లకు ఫిర్యాదు చేశాడు.అట్టి ఫిర్యాదుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును గురు వారం పోలీసులు నమోదు చేశారు.వేములవాడ ఏ.ఎస్పి శేషాద్రిని రెడ్డి శుక్ర వారం అట్రాసిటీ కేసు పై విచారణ చేపట్టారు.ఆమె వెంట కోనరావుపేట ఇంచార్జ్ ఎస్సై కిరణ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆకుల వెంకటేష్

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి**



మున్సిపల్ ఇంచార్జి(ఎఫ్ ఏ సి) కమిషనర్ గా వెంకటేష్ శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన శోభా శంకర్ హైదరాబాద్ కు బదిలీ కాగా పెద్దపల్లి లో విధులు నిర్వహి స్తున్న వెంకటేష్ బాధ్యతలు చేప ట్టారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి,రాజమల్లును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ కు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మున్సిపల్ ఇంచార్జి పూర్తి అదనపు భాద్యతల ఉత్తర్వులు జారిచే సారు.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, పాలకవర్గ సభ్యు లతో కలిసి మున్సిపల్ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.రానున్న రోజుల్లో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజ లకు చేరవేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరిస్తానన్నారు.. అనం తరం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల అర్బన్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి**

స్వాతంత్ర్య సమరయోదుడు తెలంగాణ ఉద్యమకారుడు,బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగ వారికి ఘనంగా నివాళులర్పింస్తున్నమని,90సంవత్సరాల పైవయస్సులో కూడా డిల్లీ జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కోసం నిరాహార దీక్ష చేసిన వ్యక్తిఅని,మహాత్మా గాంధీ గారి అడుగుజాడల్లో నడిచిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ గారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనునిత్యం పాటు పడిన గొప్ప వ్యక్తి అని,తెలంగాణ రాష్ట్రం కోసం వారి మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా వదు లుకున్నారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారి వారి జయంతి వేడు కలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, రాష్ట్రన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే వారికి మనం ఇచ్చే నివాళి అని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం దేవి నవరాత్రులకు సంబందించిన కర పత్రాన్ని నాయకులతో కలిసి ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మెన్ ఆడువాలా జ్యోతి లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి..

## మున్సిపల్ ఛైర్మెన్ రాజేశ్వర్ రావు

**జమ్మికుంట, సెప్టెంబర్27, ప్రజా జ్యోతి**




తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడి పించిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తొలినాళ్లలో సమైక్యవాది అయిన బాపూజీ, మొదట విశాలాంధ్రకు మద్దతు ప్రకటించినా ఆంధ్ర పాలకుల వివక్షను స్వయంగా ఎదుర్కొని తన అభిప్రాయాలను మార్చుకుని 1969 నాటి తెలంగాణ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించిన మహోన్నత వ్యక్తి అని వారు అన్నారు. 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమానికి కూడా అండగా నిలిచిన వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం 'జలదృశ్యం' లోనే పురుడు పోసుకుందని, తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారన్నారు. 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తెలంగాణ కోసం దీక్ష చేసిన వ్యక్తి అయన అని వారు పేర్కొన్నారు. హైదరాబాద్ విముక్తి పోరా టంలో విప్లవపంథాను అనుసరించిన బాపూజీ స్వాతంత్ర్యానంతరం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపసభాపతిగా, మంత్రిగా, శాసనసభ్యునిగా సేవలందించారు. ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని, అయన చూపిన బాటలో నేటి యువత నడవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, కౌన్సిలర్లు రావికంటి రాజు, దయ్యల శ్రీనివాస్, భోగం సుగుణ, పొనగంటి విజయలక్ష్మి – మల్లయ్య పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక హామీ మంథనిలో అమలాయ్యేది ఎప్పుడు

## బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శెంకేషి రవిందర్

**రామగిరి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**



మంథని ప్రాంతంలో ఉచిత ఇసుక అమలాయ్యేది ఎప్పుడనీ బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు శెంకేషి రవిందర్ ప్రశ్నించారు. శుక్ర వారం సెంటినరీకాలనీలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉచిత ఇసుక హామీ ఇంకా మంథని ప్రాంతంలో అమలు కావడం లేదన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోనీ స్థానికులకు ఉచిత ఇసుక అందుతున్నా, మంథని ప్రాంత స్థానికులకు ఇంకా సాండ్ టాక్సీ ద్వారానే రవాణా చేస్తున్నారన్నారు. ఇప్పటికే సింగరేణి విస్తరణలో భూములు, ఇండ్లు కోల్పోయి ఇబ్బందులు పడుతున్నా సింగరేణి భూ నిర్వాసితులు కొత్తగా ఇండ్ల నిర్మించుకునేందుకు ఎక్కువ ధరతో ఇసు కను కోనీ అధిక భారాన్ని అనుభవిస్తున్నారు. సాండ్ టాక్సీ ద్వారా ఇసుకను చేరవేసే ట్రాక్టర్ యజమానులకు రోజుకు ఒక్క ట్రిప్ ను మించి రాకపోవడంతో వారు డ్రైవర్ కీ జీతం కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. పెద్దపల్లి లో సాండ్ ట్యాక్సీని రద్దు చేయించి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు స్థానికులకు ఉచిత ఇసుకను అందజేస్తుండగా మంథ నిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మంథని ప్రాంతంలోని వనరులు అక్రమంగా ఇతర ప్రాంతా లకు తరలిపోతున్నాయని ఆరోపించిన మంత్రి శ్రీధర్ బాబు, మంథని ప్రాంతంలో ఉచిత ఇసుక హామీ అమలు కాకపోవడానికి కారణాలు ఏంటో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గంలో అమలవుతున్న ఉచిత ఇసుక హామీ, మంత్రి హోదాలో ఉన్న మంథనిలో అమలు కావడం లేదని ఏద్దేవ చేశారు. సాధ్యమైనంత తొందరగా మంథని ప్రాంతంలో ఉచిత ఇసుక రవాణా హామీని అమలుపరిచి ఈ ప్రాంత భూ నిర్వాసితులకు వెసులుబాటు కల్పించాలన్నారు. లేని పక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల రైతుబంధు సమితి కన్వీనర్ మ్యాదరవేని కుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పుల్లెల కిరణ్, నాగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**ఎండపల్లి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గోడిసెలపేట గ్రామపంచాయతీలో విశాలాంధ్రను వ్యతిరేకిస్తూ ప్రత్యేక తెలంగాణ కొరకు జరిగిన ఉద్యమాలకు ఊపిరిలుదిన ఉద్యమకారుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం మరియు ప్రత్యేక తెలంగాణ పోరాటం ఇట్టి మూడు ఉద్యమాల లో పాల్గొన్న ఏకైక వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారని వక్తలు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హఫీజ్ గారు, మరియు గ్రామ పెద్దలు కందికట్ల రాజేశం గారు, బద్రి చంద్రయ్య గారు, వీరగోని శంకరయ్య గారు, బద్ధపురి హరీష్ గారు, చింతకింది రాజు గారు, వీరగోని విజయ్ గారు, తాల్ల అంజి గారు, అరికిళ్ళ నరసయ్య గారు, గ్రామ ఏ.ఎన్.ఎం, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భీమయ్య భౌతికయానికి నివాళ్ళులర్పించిన రెవిన్యూ ఇన్స్ పెక్టర్ అన్వేష్

**ఎండపల్లి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్ర వాస్తవ్యుడు, దేవి భీమయ్య గత 40 సంవత్స రాలనుండి ఎండపల్లి గ్రామానికి సుంకరిగా, విఆర్ఎ గా సేవలు అందించి గురు వారం సాయంత్రం అనారోగ్యంతో బాధ పడుతూ మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎండపల్లి రెవిన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్ భౌతికయానికి నివాళ్ళు అర్పించి తన కుటుంబాన్ని పరమార్శించి మృతుని కుటుంబానికి 10,000 వేల రూపాయలను ఆర్థిక సాయంగా రెవెన్యూ శాఖ తరపున అందించారు. ఈ కార్యక్రమంలొ ఎండపల్లి మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పెరియార్ మ్యూజియంను సందర్శించిన బీఆర్ఎస్ బీసీ ప్రతినిధి బృందం





**రామగిరి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

తమిళనాడులో బీసీ రిజర్వేషన్ల అధ్యయనం కోసం మాజీ స్పీకర్ మధుసూదనాచారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాపరిషత్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తో పాటు చెన్నె బయలుదేరిన బీఆర్ ఎస్ ప్రతినిధి బృందం శుక్రవారం పెరియార్ రామస్వామి మ్యూజియంను సందర్శించింది. అందులో భాగంగా పెరియార్ రామస్వామి జీవిత చరిత్రను మననం చేసుకోవడంతో పాటు ఆయనను స్పూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామని ఈ సంధర్భంగా వారు తెలిపారు. పెరియార్ గా పిలవ బడే ఈరోడ్ వెంకటప్ప రామస్వామి నాయకర్ గాంధీ జీతో కలిసి సత్యాగ్రహ దీక్షలో పాల్గొనడమే కాకుండా కాంగ్రెస్ పార్టీలో చేరి చురుగ్గా పనిచేశాడు. కానీ కాంగ్రెస్ పార్టీ బ్రాహ్మణుల ప్రయోజనాల కోసం మాత్రమే పని చేస్తుందని భావించి కాంగ్రెస్ కు రాజీనామా చేశారు . బ్రాహ్మణేతరుల నుండి బహుమతులు మరియు విరాళాలను బ్రాహ్మణులు అనుభవిస్తున్నారని, అయితే సాంస్కృతిక మరియు మతపరమైన విషయాలలో బ్రాహ్మణేతరులను వ్యతిరేకించి, వివక్ష చూపుతున్నారని, బ్రాహ్మణేతర ద్రావిడులను లొంగదీసుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. "దేవుడు లేదు, మతం లేదు, గాంధీ లేదు, కాంగ్రెస్ లేదు మరియు బ్రాహ్మణులు లేరు" అని అతను తన వైఖరిని ప్రకటించాడు. స్వంతంగా జస్టిస్ పార్టీని ప్రారంభించి హేతువాదం , ఆత్మగౌరవం , మహిళల హక్కులు మరియు కుల నిర్మూలన సూత్రాలను ప్రచారం చేశారు. అసమానతలను రూపుమాపడం కోసం అహర్నిశలు కృషి చేసిన ఈవీ రామస్వామిని తమిళులంతా పెరియార్ (గౌరవనీయుడు) అని పిలవడంతో పెరియార్ రామస్వామిగా స్థిరపడిపోయారు. జీవితమంతా సమానత్వం కోసం కృషిచేసిన పెరియార్ రామస్వామిని ఆదర్శంగా తీసుకుని తమ బీసీ ప్రతినిధి బృందం ప్రజల కోసం నిరంతరం ముందుకు సాగుతుందని ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు.

# కొండాలక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి తోనే తెలంగాణ ఆవిర్భావం సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్



**గోదావరి ఖని, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

తెలంగాణ సిద్ధాంత కర్త దివంగత కొండాలక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి తోనే ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ ఆవిర్భావించిందని సింగరేణి ఆర్జి 1 జీఎం లలిత్ కుమార్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని జియం కార్యాలయం లో కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆర్జి 1 జిఎం హాజరై బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ కొండాలక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు . దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన వేల ఆ స్వప్నాన్ని మాత్రం ఆయన చూడలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమాలతోపాటు ప్రజా ప్రతినిధిగా నిరంతరం ప్రజా సేవ కోసం తపించారని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ విముక్తి పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారని, లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జి ఎం పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, యస్.ఓ.టు జిఎం రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సిఎంఒఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంట్ అధి కారి ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డి.జిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, సీనియర్ పి ఓ హనుమంత రావు పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ గా నరేష్ నాయక్



**కోనరావు పేట, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

లంబాడిలా ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ గా బానోతు నరేష్ నాయక్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజకుమార్ జాదవ్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి, జీవన ప్రమాణాల పెంపు, గిరిజన హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై దృష్టి సారించింది, జాతీ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి రాష్ట్రస్థాయిలో పనిచేసే అవకాశం కలగడం వల్ల మరిన్ని బాధ్యతలు పెరిగాయని అన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు నూతన మార్గాలు అన్వేషిస్తానని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి, నియామకానికి సహకరించిన గుగులోతు రమేష్ నాయక్ జాదవ్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**రామగిరి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

సింగరేణి రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయ ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అథితులుగా హాజరై ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో పాల్గొనడమే కాకుండా, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో కూడా చురుకుగా పాల్గొన్నారన్నారు. 1952 సంవత్సరంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా ఎన్నికై, 1971 వరకు కొనసాగారని, వారు నిఖార్సయిన తెలంగాణ వాది అని, అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలివేసిన నిబద్ధత గల రాజకీయ వేత్త అని కొనియాడారు. రాష్ట్ర చేనేత రంగ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆ గొప్ప నాయకుడి జీవితాన్ని మనమందరం స్ఫూర్తిగా తీసుకొని సంస్థ అభివృద్ధితో పాటు, తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటుజిఎం బి.సత్యనారాయణ, అధికారులు పి.రాజారెడ్డి, పి.డి.సుధాకర్, డి.జనార్ధన రెడ్డి, కె.ఐలయ్య, గుర్రం శ్రీహరి, రాజేంద్రప్రసాద్, రాజేశ్వరి, విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవాల కొరకు స్థలం చాదును



**రామగిరి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

రామగిరి మండలం బేగంపేటలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ కొరకు స్థలాన్ని చదును చేశారు. బతుకమ్మ ఉత్సవాల నిర్వహణకు స్థలాన్ని చాదును చేయించాల్సిందిగా కోరగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు స్థలాన్ని చదును చేయించినట్లుగా కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ గురువారం ఓ ప్రకటనలో తెలిపాడు.

# ఫ్రైడే - డ్రైడే కార్యక్రమంలో అధికారుల పర్యవేక్షణ



**రామగిరి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

మంథని మండలంలోని నగరంపల్లి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డ్రై డే ఫ్రైడేను నిర్వహించారు. డివిజనల్ పంచాయితీ అధికారి మంతని సురేష్, ఎంపీఓ శేషయ్య సూరి పాల్గొని, శానిటేషన్ పనులను పర్యవేక్షిించారు. సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పింస్తూ అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు, వీఓలకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఇరుగురాల శ్రీనివాస్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, వీఓలు, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



కోనరావు పేట, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలం సుద్దాల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త శ్రీరామోజీ విష్ణు ఇటీవలే మరణించాడు.వంగాల భూమేష్ సెస్ ప్రతినిధి రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఇరువురి కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. బాధితకుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఆయనవెంట బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కచ్చకాయల మహేశ్, మాసం సుమన్, ఉప్పుల ఆంజనేయులు,యాదవసంఘం అధ్యక్షులు కుంటెల్లి రాజయ్య, గౌడసంఘం అధ్యక్షులు వంగాల భూమేష్, మాజీ వార్డ్ సభ్యులు పర్శరాములు, ఉప్పుల ప్రదీప్ కుమార్, కాదాసు నర్సయ్య ,అన్వేష్, రాకేష్, మధు వెంకటేష్ ఉన్నారు.

# ఆవాసం విద్యాలయంకి సౌండ్ సిస్టం బహుకరణ



• 50వేల విలువ చేసే సౌండ్ సిస్టం
• అందించిన 2008-09 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

జమ్మికుంట, సెప్టెంబర్27, ప్రజా జ్యోతి

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపురంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయానికి శుక్రవారం ఆ స్కూల్‌లో చదువుకున్న 2008-09 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 50వేల విలువ చేసే సౌండ్ సిస్టం బహూకరించారు... పాఠశాలలో పలు కార్యక్రమాల నిర్వహణకు ఆడియో సౌండ్ సిస్టం లేక కొంత ఇబ్బంది కలుగుతున్నదన్న విషయాన్ని ఉపాధ్యాయులు తెలపగా, విద్యార్థులు ముందుకొచ్చి సౌండ్ సిస్టంను పాఠశాలకు అందించడటం పట్ల ఆవాస విద్యాలయం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. తమ ఉన్నతికి తోడ్పడిన పాఠశాలకు తిరిగి తమ వంతు సాయం చేయడం సంతృప్తినిచ్చిందని ఆవాస పూర్వ విద్యార్థులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు సుధాకర్ రావు పోల్సాని, పూర్వ ప్రధానచార్యులు టి. రాజమౌళి, ఉపాధ్యాయులు సర్వోత్తమ్ రెడ్డి, శ్రీకాంత్, ఆవాస పూర్వ విద్యార్థులు శివనాథుని తరుణ్, ఉప్పుల మహిపాల్ రెడ్డి, నాగమల్ల రాజేష్, లోనే ప్రశాంత్, వలబోజు రమణాచారి, ముల్లుపోజు కమలాకర్, కందాల సాయికుమార్, గాజుల సాగర్, బండి రంజిత్ కుమార్, సాకర్ మాన్ వెంకటేష్, అంబీరు శ్రీకాంత్, పెద్ది తిరుపతిరెడ్డి, సింగ కృష్ణమోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బంది

పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్

జమ్మికుంట, సెప్టెంబర్27 ప్రజా జ్యోతి



జమ్మికుంట పట్టణంలోని సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం పూర్తిగా వైఫల్యం చెందిందని బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ లు తీవ్రంగా ఆరోపించారు... శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని 26 వ వార్డులో బిజెపి శ్రేణులు పర్యటించి అక్కడున్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు... వర్షం పడితే చాలు కాలనీలోని ఇండ్లలో వర్షపు నీరు చేరి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వార్డులోని కల్లూరి సదానందం అనే వ్యక్తి ఇల్లు వర్షం నీటితో కూలిపోయే ప్రమాదం ఏర్పడిందని, కానీ మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ఇంత పెద్ద సమస్యను చూసి చూడనట్టు వివరించడం దుర్మార్గమని బిజెపి నాయకులు మండిపడ్డారు. వార్డు ప్రజలకు మద్దతుగా బిజెపి నాయకులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పల్లపు రవి, అప్పం మధు యాదవ్ మోతే స్వామి తూడి రవిచంద్ర రెడ్డి మోడెం రాజు, బూరుగుపల్లి రామ్, ఉడుగుల మహేందర్, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, కన్నెబోయిన బద్రి మురికి, మహేష్, కేశ స్వరూప, దిండిగాల రాజశేఖర్, వడ్లపల్లి శ్రీనివాస్, గంధ్ర సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే ఏఐటియూసి పై విమర్శలు

కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న కొన్ని కార్మిక సంఘాలు
సింగరేణి లో రాజకీయ జోక్యాన్ని సహించం
ఏఐటియూసి అధ్యక్షుడు సీతారామయ్య

గోదావరిఖని, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి

సింగరేణి లోని కొన్ని కార్మిక సంఘాలు తమ ఉనికి కోసమే సంస్థ గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టి యూ సి) పై లేని పోనీ విమర్శలు చేస్తున్నాయని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ జిడికె 2వ ఇంక్లైన్ లో గేట్ మీటింగ్, గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి లో ఇటివలే ప్రకటించిన లాభాల్లో వాటా పై కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని, వాటిని కార్మికులు ఎవరు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. సింగరేణి లో లాభాల్లో వాటా హక్కు సాధించింది ఏఐటియుసి అని, 1999 లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేసిన 13 రోజుల సమ్మె సందర్భంగా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమ్మె వల్ల సంస్థ కు నష్టం జరుగుతుందని, కార్మికుల జీతాల నుంచి సమ్మె జీతం కట్ చేస్తానని అంటె అప్పటి ఏఐటియుసి అధ్యక్షులు దివంగత కే.ఎల్.మహేంద్ర జీతం ఎట్లా కట్ చేస్తావని, నీకు ఆ హక్కు లేదు, చట్ట ప్రకారం సమ్మె నోటీసు ఇచ్చి డిమాండ్ ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నామని, లాభాలు వస్తె ఏం ఇస్తావని అడుగగా వాటా ఇస్తానని ఒప్పుకున్నట్లు గుర్తు చేశారు. సమ్మె విరమణ తర్వాత కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి ని సాధించి రూ.300 కోట్ల లాభం తీసుకువచ్చారని, మళ్ళీ ముఖ్యమంత్రిని కలిసి గుర్తు చేయగా 10 శాతం లాభాల్లో వాటా మొట్టమొదటి సారిగా కొత్త హక్కును సాధించుకున్నట్లు ఆయన చెప్పారు. సింగరేణి లో రాజకీయ జోక్యం వల్ల సంస్థ మనుగడ దెబ్బతింటుందని, గుర్తింపు సంఘం ఉండగా యాజమాన్యం మంత్రి, ఎం.పి. ఎమ్మెల్యే చెప్పిండని,



లెటర్ పంపిండని సీనియర్ కార్మికుల కు కాకుండా జూనియర్ లకు పనులు చేయడం వల్ల సమస్యలు ఎదురౌతాయని, చట్ట ప్రకారం, కంపెనీ నిబంధనల ప్రకారం యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు. గుర్తింపు సంఘం ఏఐటీయుసి తో సంబంధం లేకుండా రాజకీయ జోక్యం తో పనులు చేయడం వల్ల సంస్థ, కార్మికులు నష్టపోతారన్నారు. సింగరేణి లో నిజాయితీ గా పని చేస్తున్న అధికారులను యాజమాన్యం వేదింపులకు గురి చేయడం సరైంది కాదని, అవినీతి అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 29న దీపావళి బోనస్ పై డిల్లీలో చర్చలు జరుగుతాయని, రూ.లక్ష బోనస్ ఇవ్వాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, జూపాక రాంచందర్, అక్బర్ అలీ, ఆరెల్లి పోషం, జిగురు రవిందర్, రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, మిట్ట శంకర్, ఎం.ఎ.గౌస్, పర్లపెల్లి రామస్వామి, పులి రవి, పొన్నాల వెంకటయ్య, పెద్దెల్లి శంకర్, రెడ్డి వెంకట స్వామి, ఆకునూరి శంకరయ్య, అటికేటి రాజు, జే.దేవయ్య, బండారి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, బుర్ర భాస్కర్, ఎర్ర గొల్ల చేరాలు, పడాల కనకరాజు, బూడిద మల్లెశ్, గంగారపు చెంద్రయ్య, సిర్ర మైసయ్య పాల్గొన్నారు.

# గర్భిణులు సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి
ఇల్లందకుంట ఎంపీడీవో పుల్లయ్య

జమ్మికుంట, సెప్టెంబర్27, ప్రజా జ్యోతి

గర్భిణులు సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఇల్లందకుంట ఎంపీడీవో పుల్లయ్య సూచించారు. శుక్రవారం ఇల్లందకుంట మండలంలోని మాల్యాల, లక్ష్మాజీపల్లి గ్రామల మహిళలకు నిర్వహించిన 'శుక్రవారంసభ' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గ్రామంలోని గర్భిణీలకు సీమంతం నిర్వహించి పౌష్టికాహారం అందించారు..చిన్న పిల్లలకు అక్షర అభ్యాసం నిర్వహించారు..ఈ సందర్భంగా ఎంపీడీవో పుల్లయ్య, మెడికల్ ఆఫీసర్ కాళీ చరణ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జ్యోతి మాట్లాడుతూ గర్భిణులు పోషకాహారం తీసుకుంటూనే వ్యాయామం, యోగా చేస్తూ సమయానికి వైద్యుల సూచన మేరకు మందులు వాడాలని సూచించారు...అంగన్ వాడీకేంద్రాల్లోని పిల్లల పోషణ స్థితిగతులను గుర్తించి తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సలహాలు అందించాలన్నారు. పోషణలోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక ఆహారం అందించాలన్నారు. మంచి ఆహారపు అలవాట్ల పై అవగాహన కల్పించి, పోషణ లోపంవల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. అంగన్ వాడీ టీచర్లు పోషణ కార్యక్రమాలను మానిటరింగ్ చేసుకొని డ్యాష్ బోర్డులో వివరాలు నమోదు చేయాలన్నారు...ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కాళీ చరణ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జ్యోతి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్లు, గర్భిణులు, పిల్లలు పాల్గొన్నారు.



**ఎంపీడీవో కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు....**

తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఇల్లందకుంట ఎంపీడీవో కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో పుల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని ఆయన ఆయన దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం దీక్ష చేపట్టారని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలకు గుర్తుగా 'తెలంగాణ రత్న' అవార్డుతో ప్రభుత్వం గౌరవించాలి

### –ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

**కోరుట్ల, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో మూడు తరాల ఉద్యమస్ఫూర్తి ప్రదాత స్వతంత్ర సమరయోధులు నిస్వార్థ త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలకు గుర్తుగా ఆయన జయంతోత్సవాలను పురస్కరించుకొని జాతీయ స్థాయిలో ఇచ్చే భారత రత్న అవార్డుల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తెలంగాణ రత్న అవార్డు నెలకొల్పి మొదటి అవార్డు బాపూజీ కి ఇచ్చి గౌరవించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కోరుట్ల లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జరిగిన జయంతోత్సవాల్లో ఆల్ ఇండియా బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయభాస్కర్, పద్మశాలి, మున్నూరుకాపు కుల సంఘాల జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, చెదలు సత్తన్నలతో కలిసి పాల్గొన్న పేట భాస్కర్ మాట ్లాడుతూ తొలి దశ ఉద్యమంలో తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకుని మలిదశ ఉద్యమాన్ని తన ఇంట్లోనే పురుడుపోసి వృద్ధాప్యాన్ని జయించి ఉద్యమించిన మహానీయుడు, ప్రజాసంఘాల జేఏసీ అనేక ఉద్యమ కార్యక్రమాల్లో మఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ గాంధీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ రత్న ఇవ్వడమే సముచిత స్థానమని పేట భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు ఎలిశెట్టి గంగా రెడ్డి, జిల్లా దనంజయ్, ఇట్యాల రాజేందర్, అశోక్, నవాబ్, గణేష్ , బుచ్చి రెడ్డి,సంజయ్,రవి పాల్గొన్నారు.





## కోరుట్లలో గణేశ్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో...

# దుర్గా నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**కోరుట్ల, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

గణేశ్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణం లోని త్రిశక్తి మాత దేవాలయంలో నిర్వహిస్తున్న దుర్గ నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులు, పాత్రికేయులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణేశ్ నవదుర్గ మండలి అధ్యక్షుడు కటుకం గణేష్ మాట్లాడుతూ గణేశ్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో గత 47 సంవత్సరాలుగా దుర్గా శరన్నవ రాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు తొమ్మిది రోజుల పాటు శైలపుత్రి అలంకరణ, బ్రహ్మచారి అలంకరణ, చంద్ర ఘంట, కూష్మాండ, స్కంద మాత, కాత్యాయిని, కాళరాత్రి, మహ గౌరీ, సిద్ధి ధాత్రి అవతారాలలో భక్తులకు దర్శమివ్వనున్నట్లు ఆయన తెలిపారు. కోరుట్ల పట్టణ, పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను



విజయవంతం చేసి, అమ్మవారి కృపకు పాత్రు లు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి ఆడువాల ప్రభాకర్, పూజారి రామ్ శర్మ, సభ్యులు కటుకం గంగారాం, సంకు అశోక్, చింతగింది సత్యనారాయణ, గాజుల రమేష్, చింత కృష్ణ, కటుకం రాజశేఖర్, విజయ్, కార్తీక్, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# పురుగు మందుల వినియోగంపై అవగాహన సదస్సు

### మందులు పిచికారి చేసిన డబ్బాలను పూడ్చుచాలి.. రక్షణ దుస్తులు ధరించాలి

**జమ్మికుంట, సెప్టెంబర్27, ప్రజా జ్యోతి**

వ్యవసాయ రంగంలో పురుగుల మందు పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇల్లందకుంట రైతువేదికలో బీసీఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ ఇండియా, నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ వారు రైతులకు బీసీఐ ప్రాజెక్టు యొక్క ఆవశ్య కతను, పురుగు మందుల విష ప్రభావం, వినియోగించే విధానం, పురుగు మందుల పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర సస్యరక్షణలో రసాయనేతర పద్ధతులు ముఖ్యంగా బయో కంట్రోల్ ఏజెంట్స్ గురించి రైతులకు డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ బీసీఐ ప్రాజెక్టు పియు మేనేజర్ కలాలి మహేందర్, మ్యాడగొని మల్లేష్,కంచం అనిల్ అవగాహన కల్పించారు.. రైతులకు పురుగు మందు పిచికారిలో రక్షణ కల్పించే కిట్ గురించి అవగాహన కల్పించారు..కంచం అనిల్ మాట్లాడుతూ... రైతులు



పురుగు మందులు కొనేటప్పుడు రవాణా చేసేటప్పుడు పిచికారి చేసేటప్పుడు మందు పిచికారి చేసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు.. మందు పిచికారి చేసేటప్పుడు (పి.పి.ఈ ) కిట్ ధరించాలని పిచికారి చేసిన తర్వాత డబ్బాలను పూడ్చడం చేయాలని, పిచికారి చేసిన పరికరాలను జాగ్రత్తగా శుభ్రం చేసుకోవాలని తెలిపారు.. రెండు రకాల పురుగుమందులను కలిపి వాడరాదని, దీనివల్ల పంట నష్టం జరిగే అవకాశం ఉందని పురుగుమందుకు, పురుగు నిరోధక శక్తిని పెంచుకొని మరింతగా పంటను ఆశిస్తుందని అన్నారు..క్రిమిసంహారక మందులు పిచికారి చేసేటప్పుడు రక్షణ దుస్తులు ధరించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో పియు మేనేజర్ మహేందర్, మల్లేష్, బీసీఐ క్షేత్ర సహాయకుడు, కంచం అనిల్, రావుల రాకేష్, సతీష్, రైతులు పాల్గొన్నారు...

# కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

### –ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు



**కొడిమ్యాల, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి**

వరిధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రాజనర్సింగరావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. రైతులు తీసుకున్న రుణాలు సక్రమంగా కట్టి సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి**

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. జిల్లా స్థాయి లో అండర్ 17 విభాగంలో బాలికలకు,బాలురులకు వాలీబాల్ టోర్నమెంట్ తో పాటు ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందకుంట ఎంపీడీవో పుల్లయ్య, ఇంచార్జ్ మండల విద్యాధికారి రాములు ముఖ్యాతిథిగా హాజరయ్యారు.. జిల్లా స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీలకు సుమారు 500 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.. ముఖ్యఅతిథిగా హాజరైన ఇల్లందకుంట ఎంపీడీవో పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే క్రీడలను నిర్వహించడం ద్వారా శారీరకంగా మానసికంగా ఎదుగుదల ఉంటుందని క్రీడల ద్వారా భవిష్యత్తులో వివిధ ఉద్యోగాలకు కూడా రిజర్వేషన్ ఉంటుందని విద్యతోపాటు క్రీడల ప్రాముఖ్యతను విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు తెలియజేయాలని తెలిపారు.. జిల్లా స్థాయిలో రాణించిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలవాలని,గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు.అండర్ 17 బాలుర విభాగంలో చొప్పదండి విద్యార్థులు మొదటి స్థానం, కరీంనగర్ అర్బన్ విద్యార్థులు ద్వితీయ స్థానం దక్కించుకున్నారు.. అండర్ 17 బాలికల విభాగంలో ప్రథమ స్థానం కొత్తపల్లి విద్యార్థులు సాధించగా, ద్వితీయ స్థానం చొప్పదండి విద్యార్థులు చేజిక్కించుకున్నారని క్రీడల ఆర్గనైజింగ్ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు..సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు..ఈ కార్యక్రమంలో సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఎస్ జి ఎఫ్ జిల్లా క్రీడల కార్యదర్శి వేణు గోపాల్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రమా, వివిధ మండలాల ఎస్ జి ఎఫ్ కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా అభిమానులు క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు

